# బస్సు ప్రపంచాన్ని చూసొద్దాం

**బెంగళూరు (మల్లేశ్వరం) న్యూస్‌టుడే:** దేశ విదేశాలకు చెందిన అధునాతన బస్సులన్నీ ఒకే చోట చేరాయి. నగర శివార్లలోని బెంగళూరు అంతర్జాతీయ వస్తు ప్రదర్శన కేంద్రంలో బస్ వరల్డ్ పేరిట ఏర్పాటు చేసిన ప్రదర్శనను ఆయా దేశాల ప్రతినిధులతో కలిసి ఉప ముఖ్యమంత్రి పరమేశ్వర్ బుధవారం ప్రారంభించారు. శుక్రవారం రాత్రి వరకు సాగే ఈ ప్రదర్శనలో జర్మనీ, బెల్జియం, టర్కీ, చైనా, బెలారస్, కొరియా, ఆస్ట్రియా దేశాల నుంచి ప్రతినిధులు హాజరయ్యారు. తక్కువ కాలుష్యం, జీవ ఇంధనం, బ్యాటరీలు, విద్యుత్తుతో నడిచే బస్సులు, ఎక్కువ ఇంధన సామర్థ్యం అందించే వాహనాలను ఒకే చోట చూడడం సంతోషంగా ఉందని ఉపముఖ్యమంత్రి అన్నారు. ప్రతి ఒక్కరూ ప్రజా రవాణా వ్యవస్థను ఉపయోగించుకుని, వాహన రద్దీ సమస్యలను తప్పించుకోవాలని ప్రభుత్వం కోరుకుంటోందని చెప్పారు. ఆయా వాహన తయారీ సంస్థ ప్రతినిధులు రాజశేఖర్, రాజన్ శర్మ, మార్క్ వాన్ డీ వ్రెకెన్, డిడేర్ రామౌండ్ట్ తదితరులు తొలి రోజు సమావేశంలో తమ బస్సుల పనితీరును వివరించారు.



విదేశీ సంస్థల ప్రతినిధులతో కలిసి రిబ్బను కత్తిరిస్తున్న పరమేశ్వర్



బెంజ్ కంపెనీ తయారు చేసిన బస్సు




టాటా సంస్థ తయారు చేసిన బస్సు